## ప్రసంగము 3

# సంఘమును కట్టుట

## (1 కొరింథీయులకు 3:9-17; చూడుము 9:19-22)

ఈ పాఠము సంఘమును నిర్మించుట ఎలా అనుదానిని గూర్చియైయున్నది. సంఘము ఎలా నిర్మించవలెనో మనము ఇప్పుడు చర్చించము - సంఘము కొరకు కట్టడమును ఎలా నిర్మించాలో లేదా కట్టాలో ఎవరికైనా చెప్పుటకు ప్రపంచములో నేను తక్కువ యోగ్యత గలవాడను! అది ప్రక్కనబెడితే, క్రొత్త నిబంధన సంఘము కూడుకొనుటకైన భావనములను గూర్చి ఏదియు చెప్పుటలేదు. కాబట్టి ఆ విషయాన్ని చర్చించుటను గూర్చి నేను బద్ధుడనైయున్నానని అనుకొనుటలేదు.

మనము క్రొత్త నిబంధనలో "సంఘము" అని ఉపయోగించిన రూపంలో సంఘమును ఎలా కట్టాలో మాట్లాడుచున్నాము. లేఖనాలలో, "సంఘము" అనే మాట ఎల్లప్పుడు ప్రజలకు మాత్రమే ఉపయోగించింది కానీ ఎప్పుడు కూడా ఒక స్థలమునకు ఉపయోగించలేదు. క్రీస్తుచే రక్షించబడిన దేవుని ప్రజలని దీని యొక్క అర్థము (ఎఫెసీయులకు 5:25).

1 కొరింథీయులకు 3:9-17 వాక్యభాగము సంఘమును కట్టుటను గూర్చినదై ఉన్నది. పౌలు తననూ, మరియు అపొల్లోను - మరియు దేవుని యొక్క వాక్యమును బోధించిన వారినందరిని పౌలు "కట్టువారని" వర్ణించాడు. సువార్తికులు, దేవుని ఆలయమును అనగా సంఘమును కట్టుదురు.

మనము పౌలు మాదిరిని అనుసరించుట మరియు సంఘమును నిర్మించుటలో ఆసక్తి కలిగియున్నట్లైయితే మనము దానిని ఎట్లు చేయవలెను? సంఘమును గూర్చి మనము అది ఒక భౌతికమైన కట్టడమన్నట్లుగా దానిని నిర్మించుటలో ఏవేవి కావాలో ఆలోచించవలెను.

### ఒక బలమైన పునాది

*మొదటిగా, ఒక బలమైన కట్టడమునకు బలమైన పునాది అవసరమైయున్నది.* పునాది కొరకు ఏం ఉపయోగించబడుతుంది? "వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసు క్రీస్తే" (1 కొరింథీయులకు 3:11; ఎఫెసీయులకు 2:20 చూడుము). యేసుక్రీస్తు కంటే వేరే ఇతర క్రొత్త పునాది ఊహించదగినద కాదు. సంఘము తప్పక క్రీస్తుపై నిర్మించవలసినదైయున్నది (మత్తయి 16:13-19)! యేసు క్రీస్తు అను పునాదిని వేయుటకు పౌలు ఈ క్రింది మెట్లను అనుసరించెను:

1. *ఆయన "సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించాడు"* (1 కొరింథీయులకు 2:2). సంఘమనేది మనుష్యుని యొక్క జ్ఞానముపై నిర్మించబడలేదు కానీ దేవుని - జ్ఞానముపైననూ, శాశ్వతకాలమునుండి ఉన్నదియు, ఇప్పుడు క్రీస్తునందు బయలుపరచబడిన సంకల్పముపై నిర్మించబడింది. సంఘమనేది ఆయన యొక్క రాకడ, ఆయన జీవితము, ఆయన యొక్క మరణము, ఆయన యొక్క పునరుత్థానము మరియు ఆయన యొక్క రక్షణ కృపపై నిర్మించ బడింది.

2. *ఆయన క్రీస్తు యొక్క సందేశమును ప్రకటించాడు.* క్రొత్త నిబంధన సందేశము క్రీస్తు యొద్దనుండి వచ్చినది. సరియైన పునాదిని వేయుటకు మనము తప్పక ఆ సందేశమును ప్రకటించవలెను. వాస్తవానికి కట్టడము యొక్క సాదృశ్యమును ఉపయోగించుటకు ఒక ప్రణాళిక – నమూనా అనునది తప్పక అవసరమైయున్నది. క్రొత్త నిబంధన గ్రంథము – అనగా క్రీస్తు మాటలలో, సంఘము కొరకైన నమూనాను కనుగొందుము.

3. *ఆయన క్రీస్తు యొక్క సంఘమును గూర్చి బోధించాడు.* ఒకడు క్రీస్తును హెచ్చించి సంఘమును నిర్లక్ష్యము చేయలేడు, ఎందుకనగా, క్రీస్తు సంఘమును ప్రేమించెను, దానికొరకు చనిపోయెను, దానిని రక్షించుచుండెను. సంఘమును నిర్మించుటకు లేదా కట్టుటకు సరియైన పునాదిని వేయుటకు సంఘమును గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము బోధించినదానిని తప్పక అంగీకరించవలెను.

"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ... యేసు క్రీస్తే" (3:11) అని పౌలు చెప్పినప్పుడు, ఆయన ప్రకారము మాట్లాడుట లేదు. వాస్తవానికి ప్రజలు ఇతర పునాది పై కూడ సంఘమును నిర్మించగలరు. వాస్తవానికి, కొన్ని సంఘాలు మానవ సిద్ధాంతాలపై, మరికొన్ని గొప్ప వ్యక్తులపై, మరి కొన్ని ప్రఖ్యాతిగాంచిన సువార్తికుల పేర్లు అను పునాదులపై నిర్మించబడినాయి. ఏది ఏమైనప్పటికి, పౌలు చెప్పుచున్నదేమనగా, *క్రీస్తు పై కాక మరేయితర పునాదిపై నిర్మించడిన ఏ సంఘమైననూ దేవునిని సంతృప్తి పరచలేవు.* దేవునికి విధేయులగుటకు విఫలమైనవారితో ఆయన, "నా యొద్దనుండి పొండని" (మత్తయి 7:23) చెప్పును.

## నేర్పరియైన శిల్పకారుడు

*రెండవది, ఒక నైపుణ్యముతో కూడిన కట్టడము కట్టుటకు నైపుణ్యముగల శిల్పి అవసరమై ఉన్నాడు.* ఎవరైనా ఒకరు ఇల్లు కట్టాలనుకున్నప్పుడు, మొదట వారు, వడ్రంగి పనిలో ప్రావీణ్యముగాంచినవారిని, అలాగే కరెంటు పని, ఇతర నీటి పనివంటి పనులలో ప్రావీణ్యము నైపుణ్యత కలిగినవారిని అద్దెకు కుదుర్చుకుంటారు. అదేవిధముగా సంఘము విషయంలోకూడా పౌలు మంచి నైపుణ్యము గల శిల్పకారి. "దేవుడు నాకనుగ్రహించిన కృపచొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాదివేసితిని, మరియొకడు దానిమీద కట్టుచున్నాడు" (1 కొరింథీయులకు 3:10ఎ) అని పౌలు వ్రాసాడు. సంఘమును నిర్మించుటలో పౌలు ఒక మాదిరి అందించాడు. మనము జాగ్రత్తగాను మరియు నైపుణ్యముతో నిర్మించవలెను.

## మనము ఎందుకు నైపుణ్యముతో నిర్మించుటకు ప్రయత్నించవలెను

మనం ఏమి, *ఎలా* ప్రభువు కొరకు చేస్తామో అనేదానిలో ఎలాంటి వ్యత్యాసం కనిపించదని కొందరు నమ్ముతారు. "వాక్యమును ప్రకటిస్తున్నంతవరకు" దేవుడు వృద్ధిని కలుగచేస్తాడు అని కూడ నమ్ముతారు (1 కొరింథీయులకు 3:5–7; 1 తిమోతి 4:2) అని చాలామంది విశ్వాసిస్తారు. అవును, దేవుడు వృద్ధిని కలుగచేస్తాడన్నది వాస్తవమే! అలాగే శక్తియనేది సువార్తలోను (రోమీయులకు 1:16) మరియు సిలువ సందేశములోను ఉంది కానీ (1 కొరింథీయులకు 1:18) మనుష్యుని యందుగానీ మనుష్యుని యొక్క భావోద్వేగాలలో

లేదు. ఏదిఏమైనప్పటికిని, క్రైస్తవులు సంఘమును ఎలాగు కట్టుదురు మరియు సంఘము యొక్క పనిని చేయుదురను విషయములో తేడా ఉండునని పౌలు (మరియు యితర బైబిలు రచయితలు ఎరుగుదురు) ఎరుగును.

- ఇక్కడ 3:10లో పౌలు తాను ఒక నైపుణ్యము గల శిల్పకారునివలే పని చేసినట్లుగాను మరియు ఎలా నిర్మించుచున్నాము అనే విషయంలో మనము కూడా జాగ్రత్త కలిగియుండాలని పౌలు చెప్పాడు.
- కొలొస్సయులకు 4:6లో పౌలు, "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో ... మీ సంభాషణ ఉప్పువేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి" అని చెప్పాడు. మరలా ఇక్కడ కూడ సువార్త "ఎలా" ప్రకటించాలి అనేది ప్రాముఖ్యమైనది.
- 2 తిమోతి 2:24–26 ప్రకారము మనము మన శత్రువులపట్ల "సాత్వికముతో" వ్యవహరించవలెను.
- 1 పేతురు 3:15లో "నిర్మలమైన మనస్సాక్షి కలగినవారై, మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను" అన్నట్టుగా చదువుదుము.
- మనము "ప్రేమకలిగి" సత్యము చెప్పవలెనని ఎఫెసీయులకు 4:15 చెప్పుచున్నది.
- పౌలు, తాను ప్రకటించిన ప్రతిచోటను ఒకే విధముగా ప్రకటించలేదు. ఉదాహరణకు ఆయన అంతియొకయలో ఉన్న ప్రజల యొద్దకు వెళ్ళిన విధానము (అపొస్తలుల కార్యములు 17), పిసిదియాలోనున్న అంతియొకయ సమాజమందిరములో వాక్యము ప్రకటించిన విధానము భిన్నమైనది (అపొస్తలుల కార్యములు 13).

దేవుడు వృద్ధికలుగజేస్తాడు, మరియు సువార్తయందు శక్తికలదు అనే ఈ రెండు ఆలోచనలను మనము ఆలింగనము చేసుకొనవలెను. అదే సమయంలో వాక్యమును విస్తరింపచేయుటకు, ఆత్మలను రక్షించుటకు, మరియు సంఘమును అభివృద్ధి చేయుటకు మనము మేలైన పద్ధతులను ఉపయోగించాలని దేవుడు కోరుకొనుచున్నాడు.

**ఎలా మనము నైపుణ్యముగా కట్టగలము?**

నైపుణ్యముగా కట్టుట అంటే ఏమిటో పౌలు మన యొక్క వాక్య భాగములో విస్తరించి మాట్లడలేదు కాని ఏదిఏమైనప్పటికి, తరువాత 1 కొరింథీయులకు 9:9–22లో సంఘమును ప్రభావవంతముగా కట్టుట ఎట్లనో ఆయన వివరించాడు.

పౌలు యొక్క పద్ధతులు "ఏ విధము చేతనైననూ కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను" అన్న మాటలలోనే వివరించబడియుండవచ్చు.

1. "అందరికి అన్నివిధముల వాడనైయున్నాను" (9:22బి). పౌలు ప్రతివారికి వ్యక్తిగతముగా బంధువైనాడు, చాలా స్పష్టముగా చూసినట్లైయితే, పౌలు వారి యొక్క పాపక్రియలలో వారితో చేరలేదు. అలాగే సువార్త యొక్క సత్యము విషయములో యూదులను

లేదా గ్రీకులను సంతృప్తిపరుచుటకు సత్యము విషయంలో వారితో రాజీపడలేదు. సువార్త నియమముల విషయమునకు వచ్చినప్పుడు, ఆయనను ఎదిరించినవారు ఎవరైనప్పటికి సత్యముకొరకు పౌలు స్థిరముగా నిలిచెను, చివరికి పేతురు యొక్క అస్థిరమైన మరియు క్రైస్తవులు చేయకూడని విధముగా వ్యవహరించినప్పుడు పౌలు పేతురుని సైతం గద్దించెను (గలతీయులకు 2:11-14). రక్షించబడుటకు అన్యజనులు కూడా తప్పక సున్నతి చేయించుకోవాలని చెప్పినవారిని పౌలు వ్యతిరేకించాడు (అపొస్తలుల కార్యములు 15:1, 2; గలతీయులకు 2:1-5); మరియు గలతీయులకు సత్య సువార్తను విడిచిపెట్టి "భిన్నమైన సువార్త" (గలతీయులకు 1:6-9) తట్టు తిరిగిరని వారిని కూడా మందలించెను. ఏది ఏమైనప్పటికి, సాధ్యమైనంతవరకు, ప్రజలు ఎక్కడున్ననూ వారిని కలుసుకొనెను, వారితోపాటు కలసి ఒకే మాటపై నిలిచెను; మరియు వారికి అర్థమగు మాటలతో వారికి సువార్తను అందించుటకు ప్రయత్నించెను.

"యూదులకు యూదులవలే ఉంటినని" (9:20ఎ) మరియు "ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించికొనుటకు, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలే ఉంటిని" (9:20బి) అని పౌలు చెప్పాడు. పౌలు తన యూదా సంస్కృతిని తిరస్కరించలేదు కాని ఆయన యూదులతో మాట్లాడినప్పుడెల్లా తరచూ దానిని గూర్చి మాట్లాడేవాడు (అపొస్తలుల కార్యములు 22:3; 26:4; 28:17).[1] సువార్తను ప్రకటించడానికి ఆయన ఏ పట్టణానికి వెళ్ళినా సరే, మొదట ఆయన యూదులైన[2] ప్రేక్షకులకొరకు వెతికేవాడు, సాధ్యమైతే వారి సమాజమందిరములలో ప్రకటించడానికి ప్రయత్నం చేసేవాడు. చాలా స్పష్టముగా చూసినట్టయితే, ఆయన ప్రయోజనము అనుకున్నప్పుడు ఆయన తప్పక యూదుల యొక్క ఆచారాలను పాటించడానికి ప్రయత్నం చేసేవాడు.[3]

అలాగే ఆయన తాను "ధర్మశాస్త్రములేనివారిని సంపాదించికొనుటకు ... ధర్మశాస్త్రములేనివానివలె ఉంటిని" (9:21ఎ) అని చెప్పాడు. పౌలు ప్రత్యేకముగా అన్యజనుల కొరకు నియమించబడిన అపొస్తలుడు (అపొస్తలుల కార్యములు 9:15, 16; 22:21; 26:17, 18; గలతీయులకు 1:16; 2:1-10). ఆయన వారితో మాట్లాడినప్పుడు దేవుని యొక్క సందేశము వారికి సంబంధించినది అని సహకరించు విధముగా వారికి దేవుని సందేశమును అందించెను. ఈకొనియ ప్రజలు బర్నబాను మరియు పౌలును ఆరాధించాలని చూచినప్పుడు, పౌలు, "మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాను" అని ప్రకటించెను (అపొస్తలుల కార్యములు 14:14-18). ప్రజలు ఆ సందేశమును అర్థము చేసుకొనగలిగిరి. పౌలు యొక్క తోటి పనివారిలో అనేకులు కలసి యుండటానికి ఇష్టపడని అన్యజనులతో పౌలు సహ జీవనం చేయటానికి ఇష్టపడేవాడు. ఉదాహరణకు, ఆయన ఫిలిప్పీ యొక్క చెరసాలాధికారి ఇంటిలో భోజనం చేసెను (అపొస్తలుల కార్యములు 16:34). ఆయన యూదా సమాజమందిరాలలోనే కాదుగాని అన్యజనులు తరచూ కనబడునట్లు వ్యాపార స్థలాలు, ఎపికూరీయులలోను పాఠశాలలో మరియు వారి స్వగృహాలలో కూడా సువార్త ప్రకటించెను (అపొస్తలుల కార్యములు 17:17, 22; 18:7, 8).

ఆయన ప్రేక్షకులలో యూదులున్నను లేదా అన్యజనులున్ననూ, ఆయన సందేశము

ఎన్నడును మారేదికాదు. ఇంకొకవైపు ఆయన మాట్లాడుచున్న ప్రత్యేకమైన ప్రేక్షకుల కొరకు ఆయన వైఖరిని అవలంభించుచుండెను.

2. "ఏవిధముచేతనైనను ..." (9:22సి). పౌలు యొక్క పరిచర్య విధానములలో "ఏవిధముచేతనైనను" అనునది మరొకటి. ఆయన ప్రతిచోట మరియు ప్రతి విధానములో, తన శ్రోతలకు అర్ధమగు రీతిగా చెప్పటానికి వీలైన విధానములను అనుసరిస్తూ వారికి సువార్తను అందించాడు మరియు బోధించాడు. ఆయన పత్రికలు వ్రాసాడు, "బహిరంగముగాను, ఇంటింటను" (అపొస్తలుల కార్యములు 20:20) సువార్తను ప్రకటించాడు. వ్యాపార స్థలాలలో, పాఠశాలలో, మరియు సమాజ మందిరాలలో అనేక చోట్ల ఆయన అధిక సంఖ్యలో జన సమూహాలను ఉద్దేశించి మాట్లాడాడు, మరియు అంతేకాక ఆయన ప్రత్యేకమైన ప్రజల యొక్క గృహములకు వెళ్ళి వారికి బోధించేవాడు. చివరికి ఆయన హింసించబడినప్పుడు కూడా ఆయన సువార్త ప్రకటించడానికి అవకాశాన్ని పొందాడు (అపొస్తలుల కార్యములు 16:22-33; 26:27; ఫిలిప్పీయులకు 1:12, 13).

3. "కొందరిని రక్షించుట" (9:22బి). పౌలు పరిచర్య విధానములలో మూడవది, ఏవిధముగానైనను "కొందరిని రక్షించుటకు" తాను చేసినదంతయు ఒక క్రమములో చేసెను. ప్రభువు కొరకు క్రైస్తవులు - ఏవిధముగానైననూ ఆత్మలను రక్షించుటయే లక్ష్యమని తప్పక గుర్తుంచుకొనవలెను! పౌలు వలె మనము గ్రహించవలసినదేమనగా, మనము "అందరిని" రక్షించాలనుకొనుచూ ఉన్ననూ "కొందరే" రక్షించబడుదురు. అందరికి అన్ని విధములవాడై, దానివలన ఏ విధముగానైననూ కొందరినైనా రక్షించాలనే పౌలు అనుకున్నాడు; అయితే పౌలు అన్న ఈ మాట చాలా ఆసక్తికరముగా ఉన్నది. పౌలు అందరిని, రక్షించుటకు ఇష్టపడి ఉండవచ్చు కానీ కొందరు మాత్రమే తను ప్రకటించిన సందేశానికి సానుకూలముగా ప్రతిస్పందిస్తారని తెలుసు. అనేకులు సందేశమును అంగీకరించిరి (అపొస్తలుల కార్యములు 18:8 చూడుము). కానీ అనేకమంది దానిని తిరస్కరించిరి. ఏది ఏమైనప్పటికీ, తాను విశ్వాసముగా ప్రకటిస్తూ, దేవుడు తనకు అందించిన పనిని చేయకుండినట్లతే "కొందరు" కూడా రక్షించబడరని అపొస్తలుడైన పౌలుకు తెలియును.

పౌలు యొక్క ఉదాహరణలను మనము అనుసరిస్తున్నామా? మనము మనముందున్న అవసరాన్ని చూడాలి, మరియు పౌలు వలే - ప్రజలు రక్షించబడే విధముగా సువార్తను అందించుటయే, మన పనియేమిటో గుర్తుంచవలెను!

మనము గనుక మన కర్తవ్యాన్ని నిజముగా స్వీకరించినట్లైతే మనకు మనము "తప్పిపోయినవారిని నేను కలుసుకొనుటకు ఏ మేలైన దానిని నేను చేయగలను?" అని ప్రశ్నించుకోవలెను. సమాజములో అందరు సువార్త పట్ల అనుకూలభావముతో ఉండరు, కానీ కొందరు మాత్రమే అలా ఉందురు. అలాంటివారిని కలుసుకొనుటకు మీరు చేయవలసినదంతయు చేసారా? రక్షించబడాల్సిన అనేకులను చేరుటకు మనము ఇంకను ప్రయత్నించని పద్ధతులను, విధానాలను ఆచరణలో పెట్టగలమా? లేదా ప్రయోగించగలమా? ఒక సంఘము ఆదివారము మాత్రమే పిల్లలకు బైబిల్ తరగతులను నిర్వహించుటకంటే వారమంతా తరగతులను నిర్వహించవచ్చు. క్రైస్తవులు స్థానిక స్టేషన్‌లలో రేడియో లేదా టి.వి. కార్యక్రమాలను నిర్వహించడానికి ఆలోచించవచ్చు, లేదా ప్రత్యేక సందర్భము - "శుక్రవారము" విరామ బైబిల్ తరగతులు, లేదా సువార్త తరగతులను నిర్వహించవచ్చు.

## అవసరమైన సామగ్రిలు

*మూడవదిగా, బలమైన కట్టడమును నిర్మించుటకు సాధ్యమైనంతవరకు మంచి సామగ్రులను వాడవలెను.* మంచివి కాని సామగ్రిలను ఉపయోగించు శిల్పకారులు తమ కట్టడము చాలా కాలము నిలుచుట చూడరు. సంఘమనేది కూడ మంచి ముడిసరుకులచే నిర్మించబడవలెను. సంఘము అనగా దేవుని యొక్క ఆలయము నిర్మాణమునకు కావలసిన సామగ్రిలను గూర్చి కూడ పౌలు మాట్లాడెను (3:12-15).

పౌలు రెండు రకాలైన గృహ నిర్మాణపు ముడి సరుకును – అనగా విలువైన సామగ్రిలను (బంగారం, వెండి, మరియు విలువైన రాళ్ళు) మరియు సాధారణమైనవి (కఱ్ఱ, గడ్డి, కొయ్య)లను గూర్చి వ్రాశాడు. ఈ ఏర్పరచబడిన సామగ్రిలను వివిధ రకాలైన క్రైస్తవులను సూచించుచున్నాయి. మరియు వాటిని పరీక్షించే అగ్ని క్రైస్తవులకు ఎదురయ్యే శ్రమలు, హింసలతో కూడిన పరీక్షలు. శ్రమలు లేదా హింసలు ఎదురయినప్పుడు కొంతమంది క్రైస్తవులు నమ్మకముగా నిలుస్తారు వారు విలువైన ముడి సరుకును సూచించు క్రైస్తవులు, అలాగే శ్రమలు హింసలు ఎదరయినప్పుడు కొంతమంది క్రైస్తవులు పడిపోతారు, వారు సాధారణముగా ముడి సరుకును అనగా కఱ్ఱ, గడ్డి, కొయ్యలను సూచించువారు అన్నమాట. అనగా వారు “కాల్చివేయబడుదురు.” యిలా జరిగినప్పటికిని సువార్తికుడు లేదా బోధకుడు తన యొక్క జీతమును కోల్పోడు; ఎందుకనగా బోధకుని యొక్క రక్షణ తన విద్యార్థి యొక్క విశ్వాసము పై ఆధారపడియుండదు.

మన గృహమునకు మేలైన ముడిసరుకును మాత్రమే ఎంచుకొనుటకు ప్రయత్నించవలెను అని పౌలు చెప్పుటలేదు. సర్వ విధమైన ప్రజలను మార్చుటకు మనము ప్రయత్నించవలెను. యేసు క్రీస్తు చెప్పిన విత్తువాడు ఉపమానములోనిదే పౌలు ఎక్కువగా బోధించుచున్నాడు. చదునైన నేలపైన మాత్రమే విత్తనములు నాటవలనని ప్రభువైన యేసు క్రీస్తు చెప్పుట లేదు కానీ, ఆయన చెప్పునదేమనగా మనము ప్రతి చోట విత్తనములు నాటినప్పుడు మనలను మన శ్రోతలు వాటిని వేరు వేరు విధములుగా స్వీకరిస్తారు. కొందరు మరికొందికంటే విశ్వాసముగా ఉంటారు, కానీ మనము బోధించడానికి అవకాశమున్న ఎవ్వరిని విడిచిపెట్టక అందరి వద్దకు వెళ్ళవలెను. సాధ్యమైనంత దూరము విశాలముగా విత్తనములను విత్తవలెను, మనము విత్తుకొంటూ వెళ్ళినట్టయితే మంచి మరియు నిజాయితి హృదయములు గలవారు కొందరు దేవుని యొక్క వాక్యమును స్వీకరిస్తారు అని విశ్వసిస్తూ అంతటా వాక్యమును వెదజల్లవలెను.

## బహుమానమును ఆశించుట

గృహ నిర్మాణము పూర్తియైన తరువాత, నిర్మించినవారు బహుమానమును పొందుదుమని ఆశించవచ్చు. ఒక వేళ అతను గృహమును లేదా కట్టడము నిర్మించడానికి అద్దెకు తీసుకొనబడినట్టయితే తన యొక్క పని ముగిసిన తరువాత అతడు తనకు రావలసినది చెల్లించబడును. ఒకవేళ అతడు ఏదైనా తనకొరకు నిర్మించుకొనుచున్నట్టయితే, తన యొక్క పనిని విజయవంతముగా పూర్తిచేసాను అని తెలుసుకున్న తరువాత అతడు సంతృప్తి చెందును. అదేవిధముగా, మనముకూడ సంఘమును నిర్మించుటకు పనిచేసినట్టయితే, మనము కూడ ప్రతిఫలము లేదా జీతమును పొందుదుము. పౌలు ఈ విధముగా అన్నాడు,

> పునాదిమీద ఒకడు కట్టిన పని నిలిచినయెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగను; అతడు తనమట్టుకు రక్షింపబడును గాని అగ్నిలోనుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును (3:14, 15).

మనము ఏ రకమైన ప్రతిఫలము లేదా జీతమును ఆశించవలెను? సంఘము ఆత్మీయముగాను మరియు సంఖ్యాపరముగాను ఎదుగుట మనము ఆశించవచ్చును. ఈ అధ్యాయమునుండి మనము పౌలు యొక్క మరియొక రూపకాలంకారము ఉపయోగించుటకు, మనము విత్తనములు విత్తిన తరువాత మనము పంటను కోయుటను ఆశించవచ్చు. మనము పొందు మరొక జీవితము పరలోకములో ఉన్నది, పౌలు యొక్క మనస్సులో ఉన్నది బహుశ ఇదియే కావచ్చు. దేవుని కొరకు మనము చేసిన పనికి ఈ భూమి పై ప్రతిఫలము రాకున్నను మనము మార్చినవారు పడిపోయినా, లేదా మనము కట్టుటకు పనిచేసిన నిర్మాణము వాడిపోయి రాలినట్లైతే, మనము మన పరలోక బహుమానమును కోల్పోము.[4]

**ముగింపు**

చెప్పబడిన దాని నంతటినిబట్టి తరువాత రానున్నదేదో మనము తప్పక గ్రహించవలెను: "మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమైయున్నారు" (3:16, 17). దేవుని ఆలయము "పాడుచేయుట" అంటే సంఘమును పాడుచేయుట. సంఘమును ముక్కలు చేయుట లేదా చీల్చుట ఎట్లో బహుశ మనము మరొక పాఠములో నేర్చుకుందాము, ఏదిఏమైనప్పటికి, అది ఎలా జరుగుతుందో తెలుసును కాబట్టి మన సహోదరులలో అనేకమందికి ఆ అంశముపై పాఠము అవసరములేదు. మనము కట్టే పనిలోనే ఉన్నాము కానీ దానిని కూల్చేపనిలో లేమని గుర్తుంచుకోవాలి, ఎవరైనా సంఘమును కూల్చగలరు, కానీ సంఘమును కట్టుటకు ఒక తెలివైన నిర్మాణకుడు లేదా శిల్పకారి కావాలి, కాబట్టి అలాంటి శిల్పకారులమై యుందుము!

---

సూచనలు

[1]పౌలు యొక్క యూదయ సంస్కృతిని గూర్చినది. ఫిలిప్పీయులకు 3:1–7; రోమీయులకు 9:1–5 కూడ చూడుము. [2]"మొదట యూదులను" రక్షించుట సువార్తయనేది దేవుని శక్తియైయున్నది అని రోమీయులకు 1:16, 17లో పౌలు చెప్పిన మాటలతో పోల్చుము. [3]ఈ వివరణ పౌలు యెరూషలేములో వ్యవహరించిన తీరు అనగా తను తక్కిన నాలుగు యూదులైన క్రైస్తవులతో కూడా మొక్కొబడి చెల్లించినప్పుడు ప్రతివాని ఖర్చును పెట్టుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 21:24). తరువాత "వారితో కూడ శుద్ధిచేసికొని" దేవాలయములో ప్రవేశించి, ఒక్కొక్కరి నిమిత్తం బలి అర్పించువరకు శుద్ధి దినములను నెరవేర్చుదుమని తెలిపెను (అపొస్తలుల కార్యములు 21:26; అలాగే 18:18 చూడుము). [4]ఏది ఏమైనప్పటికి, మనము మార్చిన ప్రజలు లోకము తట్టు తిరిగినప్పుడు, మనము "నష్టపోదుము."